ప్రజాశక్తి

సోమవారం 25 మార్చి 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

మాటల యుద్ధం



- 'సెంట్రల్'లో హద్దులు దాటుతున్న టిడిపి, వైసిపి ప్రచారం
- ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్న వైనం
- ప్రజాసమస్యలే ఎజెండాగా సిపిఎం ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ

రాజకీయ నాయకుల మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఆయా పార్టీల అభ్యర్థుల ఎన్నికల ప్రచారం హద్దులు దాటుతోంది. ప్రధానంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని వైసిపి, టిడిపి అభ్యర్థుల ప్రచారం తీరును పరిశీలిస్తే నియోజకవర్గ ప్రజల సమస్యలు కానీ, అభివృద్ధికి సంబంధించిన అంశాల జోలికి వెళ్లకుండా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. అయితే ఈ రెండు పార్టీలకు భిన్నంగా సిపిఎం ప్రజాసమస్యలే ఎజెండాగా చేసుకొని, ఎక్కడికక్కడ సమస్యలను ప్రస్తావిస్తూ, వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేస్తూ ఆ పార్టీ ప్రచారం ముందుకు సాగుతుంది. వైసిపి, టిడిపి అభ్యర్థులు వారి పార్టీల పరివారం రెచ్చిపోయే రీతిలో సమస్యలను పక్కదారి పట్టించే రీతిలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బొండా ఉమా పేరు ఇక నుంచి 'మైసూరు బొండా' అని పిలుస్తానని వైసిపి అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ అంటే 'స్క్రాప్' ను సెంట్రల్ నియోజకవర్గం ప్రజలు ఆదరించరని టిడిపి అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా తయారయ్యాయి. స్వాతంత్ర్య సమరయోధుల భూములను కబ్జా చేసిన బొండా ఉమా అని వెల్లంపల్లి అంటే...దానికి ప్రతిగా 'చందాల శ్రీను' వెల్లంపల్లి అని బొండా ఉమామహేశ్వరరావు అనడం, అలాగే బొండా ఉమా సెంట్రల్ నియోజకవర్గం ప్రజలకు చేసిందేమి లేదంటే, 'నియోజకవర్గం సరిహద్దులు తెలియని వెల్లంపల్లి' గెలిస్తే ఏమి చేస్తాడంటూ తమదైన శైలిలో ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ...ఘాటైన విమర్శలతో... ప్రజలు అసహ్యించుకునే రీతిలో అటు వైసిపి, ఇటు టిడిపి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం నడుస్తుంది. నియోజకవర్గంలో దశాబ్దాల తరబడి పేరుకుపోయిన సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై ప్రస్తావన రానీయకుండా అత్యంత బాధ్యతారాహిత్యంగా వైసిపి, టిడిపి అభ్యర్థుల ప్రచారం రోత పుట్టించే రీతిలో ఉందంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒకరు "దొంగ" అంటే...కాదు నువ్వే "గజ దొంగ"...అనే స్థితికి దిగజారి అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారనే కన్నా... ఒకరికొకరు తిట్టుకుంటూ...చివరకు 'రా' చూసుకుందాం అనే స్థితికి వారి ప్రచారం వెళ్లింది. చివరకు నగర పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేసుకునే స్థాయికి వెళ్లడం గమనార్హం. వైసిపి అభ్యర్థి వెలంపల్లి శ్రీను వల్ల తమ అభ్యర్థికి ప్రమాదం పొంచి ఉందని, ముందస్తు జాగ్రత్తగా భద్రత కల్పించాలని బొండా ఉమ తరుపున టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి, పలువురు న్యాయవాదులు నగర సిపికి వినతిపత్రం అందజేశారు. గడిచిన ఈ రెండు, మూడు వారాల నుంచి వైసిపి, టిడిపి అభ్యర్థుల మధ్య చోటు చేసుకుంటున్న జడి విమర్శల మాటల యుద్ధం... పోలింగ్ జరిగే మే 13 నాటికి ఎటు దారి తీస్తుందోనని నియోజకవర్గం ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే మల్లాది విష్ణు రెండు సార్లు, అలాగే టిడిపి తరుపున (మిగతా 6లో)

ఎలక్షన్ సీజర్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి

- క్షేత్రస్థాయిలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు క్రియాశీలంగా పని చేయాలి
- డేటా అప్‌లోడింగ్‌లో వేగం, కచ్చితత్వం అవసరం
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు




ప్రజాశక్తి-విజయవాడ

ప్రలోభాలకు అడ్డుకట్ట వేసి నిష్పక్షపాత వాతావరణంలో ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎథికల్ ఎలక్షన్స్ నిర్వహించేందుకు ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ (ఈఎస్ఎంఎస్)ను సమర్థవంతంగా అమలు చేయడంపై ఎన్ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు సూచించారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు ఆదివారం క్యాంపు కార్యాలయం నుంచి ఆర్వోలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల నోడల్ అధికారులు తదితరులతో ఎలక్షన్ సీజర్లపై సమావేశం నిర్వహించారు. తొలుత ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జిల్లా మొత్తం మీద జరిగిన సీజర్ల వివరాలను తెలిపారు. ఈ నెల 16 నుంచి 24వ తేదీ వరకు దాదాపు రూ.1.27 కోట్ల నగదు, 2,503 లీటర్ల మద్యం, 4,100 గ్రాముల మత్తు పదార్థాలు, 7,139 గ్రాముల విలువైన లోహాలు తదితరాలను కలుపుకొని మొత్తం మీద దాదాపు రూ.3.60 కోట్ల విలువైన నగదు, వస్తువులను సీజ్ చేసినట్లు కలెక్టర్ వివరించారు. నగదు, మద్యం, మత్తు పదార్థాలు, విలువైన వస్తువులు తదితరాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తతతో, క్రియాశీలంగా పని చేయడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి బృందాలతో పోలీస్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, ఐటి, కమర్షియల్, ఫారెస్ట్, బ్యాంకింగ్, ప్రజా రవాణా తదితర విభాగాల జిల్లా నోడల్ అధికారుల మధ్య మంచి సమన్వయం ఉండాలన్నారు. ఈఎస్ఎంఎస్ యాప్‌లో సీజర్లకు సంబంధించిన సమాచారాన్ని (మిగతా 6లో)

రసవత్తరంగా కేశినేని బ్రదర్స్ పోరు

విజయవాడ పార్లమెంట్ వైసిపి, టిడిపి అభ్యర్థులుగా నాని, చిన్ని



కేశినేని నాని



కేశినేని చిన్ని

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

విజయవాడ పార్లమెంట్ ఎన్నికల పోరు రసవత్తరంగా మారనుంది. టిడిపి, వైసిపి నుంచి బరిలోకి దిగుతున్న అభ్యర్థులు సోదరులు కావడంతో వారి మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత విజయవాడ సిట్టింగ్ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) ఇప్పటి వరకు రెండు సార్లు గెలుపొందారు. రెండో సారి గెలిచిన తర్వాత సొంత పార్టీ నేతలతో ఆయనకు విభేదాలు నెలకొన్నాయి. మూడు మాసాల క్రితం జనవరిలో తిరువూరు చంద్రబాబు సభ నిర్వహణ సమయంలో అవి తీవ్ర రూపం దాల్చాయి. కేశినేని నానికి మద్దతుగా ఒక గ్రూపు, వ్యతిరేకంగా మరొక గ్రూపుగా టిడిపి శ్రేణులు విడిపోయి రచ్చకెక్కాయి. దీంతో పార్టీ సమావేశాల నిర్వహణలో జోక్యం చేసుకోవద్దని చంద్రబాబు ఆయనకు రాయభారం పంపారు. ఈ నేపథ్యంలో ఆయన పార్టీ మారుతున్నట్లు ప్రకటించారు. దీంతో టిడిపి నుంచి గెలిచిన ఆయన ఆ పార్టీకి రాజీనామా చేసి వైసిపిలో చేరారు. ఇటీవల తన కుమార్తె కేశినేని శ్వేతతో కలిసి నాని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడ పార్లమెంట్ టికెట్‌ను నానికి కేటాయించారు. అయితే టిడిపి అభ్యర్థిని చంద్రబాబు ఖరారు చేయడంలో జాప్యం నెలకొంది. పొత్తుల్లో భాగంగా బిజెపికి కేటాయిస్తారని, మాజీ కేంద్ర మంత్రి సుజనాచౌదరి రంగంలోకి దిగుతారని ప్రచారం జోరుగా సాగింది. వీటన్నింటికి ఫుల్ స్టాప్ పెడుతూ మూడు రోజుల క్రితం విడుదల చేసిన మూడో జాబితాలో విజయవాడ ఎంపి టిడిపి అభ్యర్థిగా కేశినేని శివనాథ్ (చిన్ని)ని ఖరారు చేశారు. ఆయన ఇప్పటి వరకు ప్రత్యక్ష రాజకీయాల్లో లేరు. గత రెండు దఫాలు తెర వెనుక ఉండి అన్న నాని గెలుపు కోసం పని చేశారు. గత రెండేళ్లుగా ఎన్టీఆర్ జిల్లా అంతా కలియతిరుగుతూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అన్నా క్యాంటీన్లు, వైద్య పరీక్షలు, కిడ్నీ రోగులకు ఉచితంగా మందులు వంటి సేవల ద్వారా అటు జిల్లా ప్రజలకు, టిడిపి శ్రేణులకు దగ్గరయ్యారు. అయితే ఇటీవల సోదరుల మధ్య చోటుచేసుకున్న కుటుంబ గొడవలు కారణంగా ఇద్దరూ విడిపోయారు. దీంతో ఇద్దరూ బహిరంగంగానే విమర్శలు చేసుకున్నారు. కొన్ని అంశాలు పోలీస్టేషన్ల వరకు వెళ్లాయి. ఈ నేపథ్యంలో అన్నదమ్ములు వేర్వేరు పార్టీల నుంచి అభ్యర్థులుగా బరిలోకి దిగడం ఆసక్తికరంగా మారింది.

2025 నాటికి క్షయ నివారణే లక్ష్యం

- చికిత్స, న్యూట్రిషన్ ద్వారా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేలా చర్యలు
- రాష్ట్ర టీబీ నివారణ అధికారి డాక్టర్ రమేష్



ర్యాలీని ప్రారంభిస్తున్న రమేష్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

రాష్ట్రంలో 2025 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలన్నదే లక్ష్యంగా జాతీయ క్షయ నివారణ కార్యక్రమం (ఎన్‌టీఈపీ) కింద పటిష్ట కార్యాచరణతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంహెచ్ అండ్ ఎఫ్‌డబ్ల్యూ జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర టీబీ నివారణ అధికారి డాక్టర్ టి.రమేష్ అన్నారు. ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఓల్డ్ జీజీహెచ్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నర్సింగ్, ఫార్మా కళాశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ క్షయ కేసులను గుర్తించేందుకు రాష్ట్రంలో 720 ట్రూనాట్, 50 సీబీనాట్ సెంటర్ల ద్వారా ఏటా పది లక్షలకు పైగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ అనే కొత్త కార్యక్రమాన్ని ఈ ఏడాది చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటగా 12 జిల్లాల్లో నిర్వహించేందుకు సంబంధించి సర్వే జరుగుతోందన్నారు. టీబీ పెషెంట్లకు పోషకాహార భద్రత కల్పించేందుకు న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్నామని ఇప్పటి వరకు 95 వేలకు పైగా ఇలాంటి కిట్లను అందించినట్లు తెలిపారు. ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి సరైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యాధి నిర్మూలనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో క్షయ కేసులను గుర్తించేందుకు పెద్ద ఎత్తున పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డా. జె.ఉషారాణి అన్నారు. టీబీ రోగులకు పోషకాహార మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిక్షయ్ మిత్రలను గుర్తించి టీబీ రోగులకు ఉచితంగా న్యూట్రిషన్ కిట్లు అందించేందుకు ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నట్లు (మిగతా 6లో)




రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : సోమవారం సాయంత్రం 6.33
సహర్ : మంగళవారం ఉదయం 4.54

అందని గృహాలు... రుణ చెల్లింపులకు ఒత్తిళ్లు

అయోమయంలో ప్రజలు
డిపాజిట్‌లు రాకపోగా... బ్యాంకుల నుంచి నోటీసులు

ప్రజాశక్తి - నందిగామ : పేదలకు పక్కా గృహాలు అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలు నిర్మాణదారులకు డిపాజిట్ డబ్బులు రాకపోగా రుణాలు చెల్లించాలని బ్యాంక్‌లు లబ్ధిదారులకు ఇబ్బందులకు గురి చేస్తుండటంతో పేదలు లబోదిబోమంటున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్ధాంతరంగా టిడ్కో గృహనిర్మాణాలు నిలిపి వేసింది. దాదాపు నాలుగున్నరేళ్ళుగా టిడ్కో గృహాలు తిరిగి ప్రారంభించలేదు. ఇళ్లు రాక పోగా తమ పేరు మీద తీసుకున్న రుణాలు చెల్లించాలని బ్యాంకుల నుండి లబ్ధిదారులకు నోటీసులు వస్తున్నాయి. తమ బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు రుణాఖాతాకు జమ చేస్తుం డటంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారులకు న్యాయం చేయాలని సిపిఎం, ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో నందిగామ మున్సిపల్ కమిషనర్‌ను పలుమార్లు కలిసి విన్నవించిన, నిరసనలు తెలిపిన అధికారుల నుంచి స్పందన లేదు. లబ్ధిదారులు స్థానిక ఎమ్మెల్యేను కలిసినా ప్రయాణం లేకపోలేదు. నందిగామ మున్సిపల్ కార్యాలయం పరిధిలో 2,496 మంది పేదలకు జీ ప్లస్ త్రీ ఇళ్ళు మంజూరయ్యాయి. వారిలో 1,400 మంది తొలి విడతలో గృహ నిర్మాణాలను హనుమంతు పాలెం వద్ద 21 ఎకరాల్లో టిడ్కో ఆధ్వర్యంలో ఎల్అండ్‌టి సంస్థ ప్రారంభించింది. లబ్ధిదారులందరూ కలిసి రూ.5 వేల నుండి రూ.లక్ష వరకు సుమారు రెండు కోట్లు డిపాజిట్లు చెల్లించారు. మొదట ఐదు బ్లాక్‌లలో 240 గృహ నిర్మాణాలను చేపట్టి మూడు బ్లాక్‌లు 80 శాతం నిర్మించారు. మిగిలిన రెండు బ్లాక్‌లు కొంతవరకు నిర్మించి వదిలేశారు. దీంతో నిర్మాణ సామాగ్రి పూర్తిగా తుప్పు పట్టి పోతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వం నిర్మాణం బ్లాక్ లో 240 మందికే మాత్రమే ఇళ్ళు కేటాయించింది. వారికి కూడా నిర్మించి ఇవ్వలేదు. ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో 98 మంది పేరుతో రూ.3.70 లక్షల రుణం తీసుకుని టిడ్కో సంస్థ కు అందించింది. ఈ రుణాలతో ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి ఇస్తామని ప్రభుత్వం చెప్పి ఆచరణలో అమలు చేయలేదు. ఈ పరిస్థితులలో బ్యాంకులు రుణాలు వాయిదాలు చెల్లించాలంటూ నోటీసులు ఇస్తున్నారు. సదరు విషయం కమిషనర్ దృష్టికి లబ్ధిదారులు, ప్రజాసంఘాలు తెలిపిన మున్సిపాలిటీకి సంబంధం లేదని చెప్పటంతో లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న టిడ్కో లబ్ధిదారులు (ఫైల్)

నోటిసులు ఇస్తున్నారు... షేక్ కరీముల్లా

తన భార్యకు గత ప్రభుత్వంలో జీ ప్లస్ త్రీ ఇల్లు మంజూరు చేశారు. 50 వేలు డిపాజిట్ కట్టాను. రెండు సంవత్సరాల కిందట తన భార్య పేరు మీద రూ.3.70 లక్షల రుణం తీసుకున్నారు. ఇప్పటి వరకు ఇళ్ళు ఇవ్వ లేదు. రుణానికి రూ.4 వేలు చెల్లించాలంటూ బ్యాంకు అధికారులు నోటీసులు ఇస్తున్నారు. తనకు చేయాలని కమీషనర్‌ను అడిగితే పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. మరో లబ్ధిదారుడు మాట్లాడుతూ టిడ్కో గృహాలు రుణాలు చెల్లించాలంటూ బ్యాంకు అధికారులు, తమ ఖాతాలో ఉన్న డబ్బులు లాగేసుకుంటున్నారు. రూ.50 వేలు డిపాజిట్ కట్టాను. రూ.3.70 లక్షల రుణాలిచ్చారు. ఇళ్లు ఇవ్వ కుండానే డబ్బులు వసూలు చేస్తున్నారు.

టిడ్కో లబ్ధిదారులకు న్యాయం జరిగేలా కృషి : కమిషనర్

టిడ్కో గహాలు రుణాలు వాయిదాలు చెల్లించాలంటూ ఆవేదన చెందుతున్న లబ్ధిదారులకు న్యాయం జరిగేలా టిడ్కో అధికారులతో మాట్లాడతామని నందిగామ మున్సిపల్ కమిషనర్ హేమమాలిని తెలిపారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేలు విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలం లోని తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధానంలో జరుగు తున్న నిత్యాన్న దానానికి జగ్గయ్యపేట పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ తిరుమలరావు రూ.50,116 లు ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను చేతుల మీదగా ఆలయ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్‌కి అందజేశారు. మండలంలోని తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి, కొండపైన ఉన్న మల్లికార్జున స్వామిని బలుసుపాడు గురుదామ్ వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ గెంటేల వెంకటరమణ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ భరద్వాజ్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వారికి స్వామి వారి శేష వస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందజేశారు.



పేదలకు ఉచిత భోజనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని సీతారాం పురంలో జగ్గయ్యపేట మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి చిన్నా ఆధ్వ ర్యంలో ప్రతి ఆదివారం పేదలకు ఉచిత నాన్ వెజ్ భోజనం ఏర్పాటు చేస్తు న్నారు. దీనిలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను, వారి సతీమణి సామినేని విమలభాను పాల్గొని భోజనం వడ్డించారు.




ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఆస్టర్ రమేష్ అమరావతి ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరంలో 800 మంది రోగులు పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆస్టర్ రమేష్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు రోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇటీవలి కాలంలో వచ్చిన ఆధునిక వైద్య సమాచారం ప్రకారం రక్తపోటు అదుపులో ఉంచుకోవాలన్నారు. బిపి ఎల్లవేళలా 120/80 మించకుండా చూసుకోవాలని, ఆ సంఖ్య దాటితే రక్తనాళాలు చిట్లిపోయే అవకాశంతో పాటు గుండెపోటు, పక్షవాతం వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. తిరువూరు ప్రాంత ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యులచే సామాజిక బాధ్యతగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలైన క్యాత్ ల్యాబ్, గుండె ఆపరేషన్ థియేటర్, నిష్ణాతులైన కార్డియాలజి స్టులు, కార్డియో థొరాసిక్ సర్జన్లను అందుబాటులో ఉంచామన్నారు. ఇప్పటి వరకు 50 యాంజీయోగ్రాం పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని, అతి త్వరలో గుండె జబ్బులకు ఆరోగ్య శ్రీ సేవలను అందు బాటులోనికి తీసుకువస్తున్నామని అయన చెప్పారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి, సాదిక్, చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులు జ్యోతి ప్రకాష్ రెడ్డి, మెదడు, నరముల వైద్య నిపుణులు ప్రశాంత్ బాబు, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు కార్తీక్, జీర్ణ కోశ వ్యాధి నిపుణులు కిరణ్మయి, కీళ్ల వాత వ్యాధి నిపుణులు మమత రోగులను పరీక్షించి అవసరమైన వారికి విలువైన పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులు వల్లభనేని రవీంద్ర, శ్రీని వాస్ బహదూర్, వినోద్ బాబు, సుజాత, రామకృష్ణ అమరావతి ఆసుపత్రి చైర్మన్ కోనేరు వెంకట కృష్ణన్, డైరెక్టర్ శావల దేవదత్, డాక్టర్ కోనేరు కావ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి తిరుపతమ్మ చిన్న తిరునాళ్ళ

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి గాంచిన పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ళు మహోత్సవాలు 25వ తేదీ సోమవారం నుండి 29వ తేదీ శుక్రవారం వరకు ఐదు రోజుల పాటు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను ఆలయ అధికారులు, వివిధ శాఖల అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. సోమవారం ఉదయం 6.03 నిమిషాలకు అఖండ జ్యోతి స్థాపనతో ఉత్సవాలు ప్రారంభమై 29 శుక్రవారం బోనాల సమర్పణతో ముగుస్తాయి. ఈ ఉత్సవాల్లో ఆలయ ప్రాంగణంలో రాత్రి సమయాన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట నత్యాలు, అమ్మవారి చరిత్ర బుర్ర కథలు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే యువతి, యువకులకు, చిన్నారులకు, భక్తులకు వినోద కార్యక్రమాలుంటాయి. ఆలయం వద్ద, భక్తులు అధికంగా వుండే ప్రాంతాల్లో త్రాగునీరు అలాగే రహదారులు వెంబడి ట్యాంకర్ల ద్వారా నీళ్ళు చల్లుట, ఆలయ పరిసరాల్లో, గ్రామంలోనూ పారిశుధ్యం పనులు నిర్వహణ, మున్నెటి లో భక్తులకు ప్రత్యేక కేశ ఖండన శాల, జల్లు స్నానాలు, షవర్ బాత్ లు, ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద వైద్య శిబిరాలు, పోలీస్ అవుట్ పోస్ట్, 108 వాహనాలు, అగ్ని మాపక (ఫైరింజన్లు) అందుబాటులో వుంచారు సమాచార శాఖ ఆధ్వర్యంలో శిబిరం, రెవెన్యూ, శిబిరాలు కూడా భక్తులకు సేవలు అందించేందుకు శిబిరాలు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ వారి ఆధ్వర్యంలో ఉత్సవాలకు వచ్చు భక్తులకు ప్రత్యేక బస్సులు 24 గంటలు పాటు నడుపుతున్నారు. చెరువు కట్ట, పాత సినిమా హాల్ సెంటర్, మున్నేరు బ్రిడ్జి అవతల ప్రత్యేకమైన బస్సు స్టాండ్ లు ఏర్పాటు



చేశారు. ఆలయం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు ఆదేశాలు మేరకు ఇంజనీరింగ్ సిబ్బంది ప్రత్యేకమైన బారికేడ్లతో క్యూలైన్స్, ప్రసాదాలు అందించేందుకు ప్రత్యేక కౌంటర్లు, దర్శన కౌంటర్లు, ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణ లతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. లడ్డు ప్రసాదాలు సిద్ధం చేసారు.

తిరునాళ్లలో అన్నదానానికి రూ.20 వేలు విరాళం

స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ పట్టణానికి చెందిన తన్నిరు. ముక్కంటి, ఆది లక్ష్మి దంపతులు ఆదివారం ఆలయ అధికారులకు రూ.20,116 లు విరాళాన్ని అందించారు. నందిగామ పట్టణానికి చెందిన కట్ట సుధీర్ కుమార్ అంకమ్మ అమ్మవారి ఆలయం వెండి తపడం నిర్మాణానికి రూ.50,116లు విరాళాన్ని అందించారు. అనంతరం దాతలకు అమ్మవారి స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఒ తిరుమలేశవరావు, సిబ్బంది పాల్గొన్నారు.



శేష వాహన మహోత్సవం

ప్రజాశక్తి - గంపలగూడెం: కృష్ణాజిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహోత్సవాల్లో భాగంగా, ఆదివారం శేష వాహన మహోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక గాంధీ సెంటర్ వద్ద శ్రీ వేణుగోపాల స్వామి వారు రుక్మిణి, సత్యభామ, సమేత, అమ్మవార్లను ఎదుర్కొన్నారు. యాత్రికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కి సన్మానం

ప్రజాశక్తి - మైలవరం : ఎపిడబ్ల్యుజె ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కన్వీనర్ వెంకట్రావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాజా మోహినిద్దీన్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు చెల్లి నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - విసన్నపేట : తాతకుంట్ల శివారు గౌరంపాలెం ముస్లీంపేటలోని రేకుల ఇల్లు దగ్ధమైన విషయం తెలిసిందే. బాధితులను ఆదివారం గ్రామ ప్రముఖులు, మాజీ సర్పంచ్ ఎన్‌టి.వెంకటేశ్వరరావు పరామర్శించి కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణానికి కావలసిన సుమారు రూ.40 వేల విలువ గల సిమెంటు ఇటుకలు, సిమెంటు బస్తాలను అందజేశారు. బాధితులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



రంజాన్ తోఫా పంపిణీ



ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామంలో జె.ఎం. ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో పేద ముస్లిములకు రంజాన్ తోఫాతో పాటు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. పెండ్యాల గ్రామా నికి చెందిన పలువురు ముస్లింలు ఉద్యోగాలు, వ్యాపారాల నిమిత్తం హైదరాబాద్ తదితర పట్టణాల్లో స్థిరపడ్డారు. ఉద్యోగాలు వ్యాపారాల నిమిత్తం పట్టణాల్లో స్థిరపడిన వారిలో కొందరు జెఎం ఫౌండేషన్‌గా ఏర్పడి పెండ్యాల గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయడం కొంతకాలంగా కొనసాగుతోంది. తాజాగా ఆదివారం జె.ఎం.ఫౌండేషన్, స్థానిక మత పెద్దల ద్వారా 350 మందికి రంజాన్ తోఫా అందించడంతో పాటు 150 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

క్షయపై అవగాహనా సదస్సు



గన్నవరంలో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్



పమిడిముక్కలలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : గుడ్ మార్నింగ్ వాకర్స్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా అజ్జంపూడి మోర్లా రావమ్మ దివ్యాంగుల స్కూల్‌లో క్షయవ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ మార్నింగ్ వా కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. చిప్పాడ .మాట్లాడుతూ... క్షయ వ్యాధి బ్యాక్టీరియా మైకో బ్యాక్టీరియా ట్యూబర్ క్యూలోసిస్ అనే దానఇ వలన ఈ వ్యాధి వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేసే బ్యాక్టీరియాద్వారా సంక్రమణం జరుగుతుందని,ఇది సోకిన వ్యక్తి దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు టీబీ, గాలి ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వ్యాధిని నిర్మూలించడానికి ప్రభుత్వాలతో పాటుగా దేశంలో పలు స్వచంద సంస్థలు అనాదిగా సేవాకార్యక్రమాలు ,అవగాహన సదస్సుల ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయని చెప్పారు. కార్యదర్శి విక్టర్ బాబు మాట్లాడుతూ ఈ వ్యాధి సోకకుండా ఉండటానికి తగిన జాగ్రత్తలు పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. గౌరవ అధ్యక్షులు డాక్టర్ సురేంద్ర లోయ మాట్లాడుతూ, క్షయ వ్యాధిని సమూలంగా నిర్మించాలంటే ధూమపానానికి, మద్యపానానికి దూరంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. మనిషి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు రుమాలు అడ్డుపెట్టుకుని జాగ్రత్తలు పాటిస్తే ఈ వ్యాధి ప్రబలకుండా తగ్గించవచ్చు అని తెలియజేశారు. వికలాంగులకు పండ్లు పంచారు. ఉపాధ్యాయులు, దివ్యాంగులు, వాకర్ మిత్రులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : మంచి ఆహారం మందులు తీసుకుని క్షయ వ్యాధిని నివారించుకోవచ్చని కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మేరుగ బాలాజీ అన్నారు. ఆదివారం పమిడిముక్కల మండలం లోని వీరంకులాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కపిలేశ్వర పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ పూర్వకాలంలో టిబికి వైద్యం అందుబాటులో లేక అనేకమంది చనిపోయారని, ఇప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షలు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు.



మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ప్రతిఒక్కరూ తమ పొరుగు వారి పట్ల ప్రేమతో మెలగాలని ఖురాన్ తెలియజేస్తుందని ఆస్కా సిద్ధిఖీ తెలిపారు. ఆదివారం మచిలీపట్నం లోని స్తానిక కోనేరుసెంటర్ వద్ద వున్న మీనార్ మసీద్ వద్ద మీనార్ మసీద్ కమిటీ, జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆస్కా సిద్ధిఖీ మాట్లాడారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ప్రతి ముస్లిం పవిత్ర మాసంగా రంజాన్ మాసం జరుపుకుంటారని, ప్రతి ఒక్కరు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండాలని కురాన్ సారాంశం అని ఆయన అన్నారు. వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కష్ణమూర్తి(కిట్టు) మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా రంజాన్ మాసం ఆచరిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఫిరోజ్, జమాతే ఇస్లాం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ కరీం, మచిలీపట్నం నగర కాంగ్రెస్ అద్యక్షులు అబ్దుల్ మతీన్, వైయస్సార్ నాయకులు ఎం డి అన్వర్ హుస్సేన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్ర హ్మణ్యం, నేమత్, షరీఫ్, ముబీన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేద్దాం : వైవిబి

ప్రజాశక్తి-ఉయ్యూరు : టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. టీడీపీ పెనమలూరు అభ్యర్థిగా టికెట్ సాధించిన బోడెప్రసాద్ ఆదివారం రాజేంద్రప్రసాద్ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి మద్దతు కోరారు. ఈసందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనలో ప్రజలు అన్ని విదాల నష్టపోయారని, రాష్ట్రం అభివద్ధిబాటలో నడిచి పురోభివద్ధి సాధించాలంటే టీడీపీ. జనసేన, బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేద్దామన్నారు. పార్టీ టికెట్ సాధించిన బోడెప్రసాద్ను ఈసందర్భంగా దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, నాయకులు



బోడె ప్రసాదుకు పుష్పగుచ్చం అందజేస్తున్న రాజేంద్రప్ర సాద్

అనుమోలు ప్రభాకరరావు, దేవినేని రాజ, ఖుద్దూస్, వాసు, పలియాల శ్రీనివాస్, రా జులపాటి ఫణి, జంపన వీరశ్రీనివాస్, అజ్మతుల్లా, మీసాల అప్పలనాయుడు, అల్తా యాజ్, పరిమిభాస్కర్, బూరెల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

వంద మందికి ఉచిత వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు : నాగళ్ల రాజేశ్వరమ్మ జానకిరామయ్య విజ్ఞాన కేద్రం, శంకర నేత్ర చికిత్సాలయం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్రవైద్యశిబిరం నిర్వహించి వందమందికి నేత్రపరీక్షలు చేశారు. సీనియర్ నేత్ర వైద్యుడు నాగర్ల రాజేశ్వరమ్మ జానకిరామయ్య విజ్ఞాన కేంద్రం చైర్మన్ చంద్రశేఖర్, ఎంబీకే విజ్ఞాన కేంద్రం ఇన్చార్జ్ స్వరూపరాణి శిబిరాన్ని ప్రారంభించారు. నేత్రపరీక్షలు చేయించుకోవలసిన ఆవశ్యకతను చంద్ర శేఖర రావు ఈసందర్భంగా వివరించారు. చూపు నిర్ధారణ, రిఫ్రాక్షన్, శుక్లము నిర్ధారణ, చిన్న పిల్లల్లో చూపు నిర్ధారణ తదితర పరీక్షలు నిర్వహించి సలహాలిచ్చారు. విజ్ఞాన కే ంద్రం బాధ్యుడు నిమ్మాదిగోపాల్, కోసూరు శివనాగేంద్రం, రాజేశ్, వీరమాచినేని జ్యోతి, కీర్తి, శంకర నేత్ర చికిత్సాలయ వైద్య సిబ్బంది పాల్గొని సేవలందించారు.

పలువురు టిడిపిలో చేరిక



గుడివాడలో...



మచిలీపట్నంలో...

ప్రజాశక్తి - గుడివాడ : వలివర్తిపాడు వైసిపి పార్టీకి చెందిన పలువురు నాయకులు టిడిపి పార్టీలోకి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుల సమక్షంలో కండువాలు కప్పుకున్నారు. టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము గెలుపునకు కృషి చేస్తామని వలివర్తిపాడు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు గుడివాడలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని తీరుపై విరక్తి చెందిన ప్రజలు, టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, మాజీ వైస్ చైర్మన్ గుండిమేడ రాఘవేంద్రరావు, దొండపాటి మహేష్, రేమల్లి రజినికాంత్, డొక్కుమాల అనంత్, తదితరులు పాల్గొన్నారు.

పావనగిరి మాత మహెూత్సవాల్లో పాల్గొన్న వెనిగండ్ల

నందివాడ మండలం పోలుకొండ పావనగిరి మాత మహెూత్సవాలు - ఉత్సవ ముగింపు ప్రార్థనల్లో వెనిగండ్ల రాము-సుఖధ దంపతులు శనివారం రాత్రి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, ఉప్పల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా)** : స్థానిక 34వ డివిజన్ వైకాపా నాయకులు వడ్లమూడి పార్వతీశం, డివిజన్ లోని 30 కుటుంబాలు ఆదివారం మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ నిరంతర ప్రజా సేవకుడు వడ్లమూడి పార్వతీశం.. ఆయన తెలుగుదేశం పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వడ్లమూడి పార్వతీశం, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్ ,జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, టిడిపి అధ్యక్షులు ఇలియాస్ భాష, గోపీచంద్ పాల్గొన్నారు.

సిపిఎం అభిమాని మృతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : పెద్దావుటపల్లి గ్రామంలో సిపిఎం అభిమాని కర్నాటి చింతయ్య (70) అనారోగ్యం కారణంగా ఆదివారం మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి, మండల పార్టీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, గన్నవరం మండల పార్టీ కార్యదర్శి ఎం ఆంజనేయులు, ఉంగుటూరు మండల పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు కడవకొల్లు రామరాజు, టి వెంకట రమణ, కె సీతారామరాజు, పామర్తి జోజిబాబు, కె జ్యోతి,జయమ్మ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



వైభవంగా నాంచారమ్మ జాతర

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని విశ్వనాథిపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర ఆదివారం వైభవంగా సాగింది. వేకువ జాము నుంచే గ్రామస్తులు తమ పశువులను ఆలయం చుట్టూ తిప్పి మొక్కుబడులను చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వివిధ వాహనాలతో భక్తులు ఆలయం వద్దకు చేరి మొక్కుబడులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించారు. సుమారు 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించినట్లు ఆలయ అధికారి సుధాకర్ తెలిపారు. జాతరను పురస్క రించుకొని అమ్మవారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మండలం లోని వేమ వరం గ్రామంలో వేచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి సుమారు 25 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించు కుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులు తీర్చుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా దర్శనం చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. అలాగే ఈనెల 25వ తేదీ సోమవారం దేవస్థానము నందు చండీ హెూమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

చేనేత కుటుంబం ఆత్మహత్య బాధాకరం

ప్రజాశక్తి-గన్నవరం : వైసీపీ నాయకుల భూదాహం వల్లే రాజంపేట నియోజకవర్గ ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆరోపించారు. వైసీపీ నేతలు భూకబ్జాలకు నిండు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమని ఆదివారం ఓ ప్రకటనలో యార్లగడ్డ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని ఈ విధమైన ఘటన జరగడం శోచనీయమని, సొంత భూమిని కోల్పోయిన బాధలో పాల సుబ్బారావు కుటుం బం ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. బడుగు బలహీనవ ర్గాలంటే ప్రభుత్వానికి చిన్నచూపు తగదని హితవు పలికారు. వ్యవస్థను తమ చేతుల్లోకి తీసుకుని వైసిపి నాయకులు రికార్డులు తారు మారు చేసి ప్రజల ఆస్తులు దోచుకుంటున్నారని మండిపడ్డారు.


ఇబ్రహీంపట్నంలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎసిబి వెస్ట్ మురళీకృష్ణారెడ్డి, కొత్తపేట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి.గణేష్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, క్రైమ్ సస్పెక్ట్‌లు, లా అండ్ ఆర్డర్ సస్పెక్ట్‌లకు ఆదివార కౌన్సెలింగ్ ఇచ్చారు. సత్ప్రవర్త కలిగి ఉండాలని సూచించారు. లేనిపక్షంలో పోలీసు వారు తీసుకొనే చట్టపరమైన కఠినమైన చర్యలకు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్స్, లా అండ్ ఆర్డర్, సస్పెక్ట్స్, క్రైమ్ సస్పెక్ట్ షీట్ హోల్డర్స్‌కు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ విభాగ అడిషనల్ డిసిపి ఎం.కృష్ణమూర్తి నాయుడు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సిఐ ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

మహేష్‌కు సీటు ఇవ్వాలని ప్రార్థనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ సీటును జనసేన పశ్చిమ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్‌కు పవన్ కళ్యాణ్ కేటాయించాలని నాయకులు ఆదివారం చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. దేవుని దీవెనలు మహేష్‌పై నిండుగా ఉండాలని కోరారు. పలు ప్రార్థనాలయాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** విజయవాడ పశ్చిమ సీటు జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి పోతిన వెంకట మహేష్‌కే కేటాయించాలని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్ అన్నారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేసిన జనసేన, టిడిపి, బిజెపి పొత్తులో భాగంగా మహేష్‌కు సీటివ్వాలని కోరారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిస్తారని, ఆశా భావం వ్యక్తం చేశారు.

టిడిపి 'ధూమ్‌ధామ్'

ప్రజాశక్తి - తిరువూరు : టిడిపి నియోజకవర్గ స్థాయిలో ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్ ఆదివారం రాత్రి నిర్వహించిన ధూమ్ ధాంకు మాదిగ సామాజిక వర్గ ప్రజలు తరలి వచ్చారు. విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని చిన్ని తదితర నాయకులు పాల్గొని టిడిపి అధికారంలోకి వస్తే ఎస్‌సిల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. కథ టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందజేసి ఆర్థికంగా ఆదుకున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో తిరువూరు నియోజకవర్గంలో టిడిపిని గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ధూమ్ ధాం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలను తరలించడానికి ఒక్కొక్కరికి రూ.300 చొప్పున ఇవ్వకపోటంతో తిరువూరు బైపాస్ రోడ్డులో కొద్దిపాటి గలాట చోటు చేసుకుంది. విస్సన్నపేట మండలం చంద్రుపట్ల గ్రామం నుండి వచ్చిన ఒక ఆటోలో మహిళలకు రూ.200 చొప్పున ముఠామేస్త్రి ఇస్తుండగా రూ.300 ఇవ్వాల్సింది రూ.200 ఇస్తున్నావేమిటని మహిళలు ఆమెను నిలదీశారు. దీంతో ఆమె రూ.300 చొప్పున ఇవ్వటంతో వారంతా మీటింగ్‌కి చేరుకున్నారు.

తిరునాళ్ల ప్రారంభం

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయిలో వేంచేసియున్న శ్రీరామ గజపతి దేవా సమేత శ్రీ వత్సవాయి అమ్మ తల్లి తిరునాళ్లు ప్రారంభమయ్యాయి. ఈ తిరణాల్లో పది రోజులు పాటు సాగుతాయి వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ఇఒ తెలిపారు. ఈ తిరునాళ్లలో భాగంగా సోమవారం మధ్యాహ్నం జల బిందెలు, సాయంత్రం అంక సేవ, మంగళవారం రాత్రి పూల కత్తెర ఊరేగింపు, బుధవారం పరుగులు బోనాలు, రాత్రికి రామ రాశి ప్రభ ఊరేగింపు గురువారం ఉదయం నుంచి గ్రామ బోనాలతో పాటు రాత్రికి దీవెన బండారు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రాత్రి అమ్మవారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. రంగ రంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. రెవెన్యూ అధికారులు పోలీసు పోలీస్ అధికారులు పాల్గొంటారని తెలిపారు.

బూడిదతోనే సహజీవనం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

కొన్ని సంవత్సరాలుగా డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ నుండి వెలువడుతున్న బూడిద వర్షంలో తడుస్తూ, బూడిద నీరు తాగుతూ, బూడిదతో నిండిన గాలి పీలుస్తూ జీవచ్ఛవాలుగా జీవనం సాగిస్తున్నాం. బూడిద వర్షాన్ని కురిపిస్తున్న పాత ప్లాంట్లను మూసివేయాలి, ఆధునికీకరణ చేపట్టిన తరువాతే ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభించాలి' ఇదీ ఎన్‌టిటిపిఎస్ కాలుష్యం బారిన పడుతున్న బాధితుల ఆవేదన





మౌలిక సౌకర్యాలు లేవు : చెరుకుపల్లి సురేష్, డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ కాలుష్య నియంత్రణ పోరాట సమితి అధ్యక్షులు

కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సిఎస్‌ఆర్ నిధులు విడుదల చేసి ఈ చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి.

బూడిద శుభ్రం చేయాలి : అనిల్ డ్యానీ కవి

ప్లాంట్ నుండి వెలువడుతున్న బూడిద పైకి వెళ్లకుండా నడిపించాలి. బూడిద రవాణా, లోడింగ్ రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటలలోపు జరగాలి. బూడిద రవాణా వాహనాలు నాలుగు వైపులా క్లోజ్ చేసికొని బూడిద కిందపడకుండా తీసుకు వెళ్లాలి. కింద పడిన బూడిదను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.



స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి : భవానీ గృహిణి

కాలుష్యం బారిన పడుతున్న ప్రాంతాల్లో స్వచ్ఛమైన శుద్ధి చేసిన మంచినీరు సరఫరా చేయాలి. కాలుష్య ప్రభావితం గ్రామాల్లో నివసించే వారికీ శాశ్వత మెడికల్ క్యాంపులు నిర్వహించాలి.



మాధురి కాలుష్య నియంత్రణ పోరాట సమితి సభ్యురాలు బూడిద ప్రభావిత ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి: మాధురి

భవిష్యత్తులో పూర్తిస్థాయి హాస్పిటల్ నిర్మించాలి. పోలీస్, రెవిన్యూ, రవాణా శాఖల సమన్వయంతో రవాణా వాహనాల వేగ పరిమితి 40 కిలోమీటర్లు మించకుండా చేసి, అతిక్రమించిన వారిపై భారీ జరిమానా విధించాలి.



సత్వరమే ప్రభుత్వం ప్లాంట్స్ ఆధునీకరణకు పూర్తి నిధులు విడుదల చేయాలి. రాజేంద్ర అడ్వకేట్:

ఎన్‌టిటిపిఎస్ అధికారులు మౌనం వీడి పర్యావరణ పరిరక్షణకై తీసుకోవాల్సిన చర్యలను వేగవంతం చేయాలి. పర్యావరణం కాపాడేలా విస్తతంగా మొక్కలు నాటాలి వాటిని సంరక్షించాలి, ఇవి అన్ని బూడిద ప్రభావిత గ్రామాల్లో కూడా నిర్వహించాలి.



పరిమితికి మించిన లోడు నాగిరెడ్డి, స్థానికుడు

మితిమీరిన వేగంతో, పరిమితికి మించిన లోడు టన్నేజీల కోసం కేవలం ధనార్జనే లక్ష్యంగా బూడిద లారీల యాజమాన్యం రోడ్డుపై వెదజల్లుతూ వాహనదారులు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇదే బూడిద లారీలో బూడిద కళ్ళల్లో పడి తటిలో ప్రమాదం నుంచి బయటపడి దెబ్బలతో మిగిలాను. ఇప్పటికైనా అధికారులు, బూడిద లారీల యజమానులు పరిమిత లోడ్ వేసుకుని గాలికి బూడిద లేవకుండా పట్టాలు కట్టి సరైన భద్రతా చర్యలు తీసుకోవాలి.

గుండెపోటుతో ఆర్‌టిసి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : బస్సు నడుపుతూ ఆర్టీసీ డ్రైవర్ గుండెపోటుతో మృతిచెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ బి.అభిమన్య తెలిపిన వివరాల మేరకు సూర్యాపేట జిల్లా మిర్యాలగూడెం ఆర్‌టిసి డిపోకి చెందిన డ్రైవర్ భద్రయ్య (60) విజయవాడలో పెళ్లి వారిని మిర్యాలగూడ నుంచి ఎక్కించుకొని బయల్దేరాడు. పెళ్లి కార్యక్రమం ముగించుకొని తెల్లవారుజామున విజయవాడ నుంచి తిరిగి మిర్యాలగూడెం బయలుదేరారు. చిల్లకల్లు టోల్ ప్లాజా సమీపంలోనికి వచ్చేసరికి చాతిలో నెప్పి వస్తుందని రహదారి పక్కన బస్సు నిలిపేశారు. డ్రైవర్‌ను గమనించిన కొందరు ప్రయాణికులు వెంటనే డ్రైవర్‌ను జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స చేస్తుండగానే ఆయన మృతిచెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని మండల వాసికి తీవ్రగాయాలైన ఘటన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా పట్టణంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం... గాంధీనగర్ కాలనీ వద్ద శనివారం రాత్రి బోనకల్లు మండలం మాటమర్రి గ్రామానికి చెందిన మంద వెంకట్రావు స్వగ్రామం నుంచి వ్యక్తిగత పనుల నిమిత్తం ఖమ్మం వెళ్తున్నాడు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి గ్రామానికి చెందిన గుర్రం శేషగిరిరావు (55) సొంత పనుల నిమిత్తం ఖమ్మం వచ్చి స్వగ్రామానికి ప్రయాణమయ్యాడు. వీరిరువురి ద్విచక్ర వాహనాలు గాంధీనగర్ సెంటర్ వద్ద ఎదురెదురుగా బలంగా ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. 108లో బాధితులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వత్సవాయి గ్రామానికి చెందిన గుర్రం శేషగిరిరావు మృతి చెందాడు. మరో వ్యక్తి వెంకటరావు పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్ మోహన్‌రావు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్‌లను శనివారం రాత్రి నందిగామ మోటార్ మెకానికల్, ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడంతో.. వైసిపికి మద్దతు తెలుపుతామని హామీ ఇచ్చారు. నందిగామ పట్టణంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన భారత్ మోటార్ మెకానికల్ - ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళన - సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్, ఎంఎల్‌ఎ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. 25 సంవత్సరాలుగా మోటార్ మెకానికల్, ఇంజనీరింగ్ వర్కర్స్ సమస్యలను నందిగామలో గత పాలకులు పట్టించుకో లేదన్నారు. రోడ్లను విస్తరించి.. డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ తో ఆధునీకరించి.. నగరాన్ని తలపించేలా రూపురేఖలు మారుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ మెకానికల్, ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పోలీసు కవాతు

ప్రజాశక్తి - వీరులపాడు : మండల పరిధిలోని జుజ్జూరు పెద్దాపురం గ్రామాల్లో వీరులపాడు, ప్రత్యేక పోలీస్ బెటాలియన్ గ్రామాల్లో కవాతు నిర్వహించారు. నందిగామ సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికలను నేపథ్యంలో వివిధ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఓటర్లను బెదిరింపులకు పాల్పడ్డ వారిపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా ఎటువంటి ఆటంకాలు కలగకుండా వినియోగించుకోవాలని కోరారు. ఎవరైనా ఓటర్లను ఆటంకపరచాలని ప్రయత్నిస్తే వారిపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదివారం జుజ్జూరులో జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



జుజ్జూరు మండల కేంద్రం ఏర్పాటు చేయడంతో 7 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని, గ్రామానికి ప్రత్యేకమైన దృష్టి పెట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు తగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని గ్రామాల్లో ఉన్న అవుట్ పోలీస్ స్టేషన్‌ను ఎస్ఐతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లను ఇక్కడే ఉండేలా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహాలక్ష్మిరుడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి - వత్సవాయి : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో వరిగడ్డి వామి దగ్ధమైన సంఘటన మండలంలోని పోలంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది ఆ గ్రామానికి చెందిన రైతు సామినేని శివ ప్రసాద్‌రావు మూడున్నర ఎకరాల వరిగడ్డి వామి దొడ్లో గేదెలకు వామినేషన్ ఉండగా విద్యుత్ షార్ట్ ఒకసారిగా దగ్ధమైంది. దీంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేశారు. దీంతో పూర్తిగా కాలిపోయింది. సుమారు లక్ష రూపాయలు నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలుపుతున్నారు.

ట్రాఫిక్ బోర్డులు

ప్రజాశక్తి - నందిగామ : రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు నందిగామ ఎసిపి డాక్టర్ రవికిరణ్ తెలిపారు. 65వ నెంబర్ జాతీయ రహదారిపై విజయవాడ నుండి హైదరాబాద్ హైవే పైన యాక్సిడెంట్ జరగకుండా ప్రత్యేకంగా ట్రాఫిక్ సిగ్నల్ హోల్డింగ్‌లు ఏర్పాటు చేశారు. సదరు బ్యారిగేట్స్‌పై వాహనదారులకు తగిన సిగ్నల్స్ వచ్చేలా డిజైన్ చేశారు. నందిగామ ఎసిపి రవికిరణ్, నందిగామ సిఐ హనీష్, ఎస్ఐలు పండుదొర, దుర్గమహేశ్వరరావు పాల్గొన్నారు.

26న కాలుష్యంపై ర్యాలీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కాలుష్య నియంత్రణ పోరాట సమితి ఆధ్వర్యంలో గత నలభై రోజులుగా జరుగుతున్న నిరసన, అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మార్చి 26న కొండపల్లిలో జరుప తలపెట్టిన నిరసన ర్యాలీ కోసం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వర్తక, వ్యాపారులను, ఆయా సంఘాల ప్రతినిధులను కలిసి సహకారాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రసిడెంట్ చెరుకుమల్లి సురేష్, నరసింహారెడ్డి, మాధురి, గోపి, ఈశ్వర్, మీ సేవ చందు, నాగరాజు, భద్ర, పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: బంటిమిట్ట మండలం కొత్త మాధవరానికి చెందిన పాల సుబ్బారావు కుటుంబాన్ని బలిగొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైసిపి చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. సంఘటితంగా ఇలాంటి సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

యావజ్జీవితమూ పీడితుల ఉద్ధరణకు అంకితం

• నేడు గుంటూరు బాపనయ్య 46వ వర్ధంతి



తన యావజ్జీవితమూ పీడిత ప్రజా ఉద్ధరణకూ, విప్లవ సాధనకూ అంకితం చేసిన నేత గుంటూరు బాపనయ్య. నీతికీ, నిజాయితీకీ, రుజువర్తనకూ, ప్రజాసేవకూ ఆయన మారుపేరుగా నిలిచారు. అన్ని రకాల వివక్షనూ అధిగమించి సామ్యవాద సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన బాపనయ్య నిరంతరం ఉద్యమబాటలోనే గడిపారు. ప్రజల కోసం కష్టాలు పడ్డారు. పోలీసులు లాఠీలతో కుళ్లబొడిచినా, గుర్రాలతో తొక్కించినా, జైలు శిక్షలు అనుభవించినా ఏనాడూ తానెంచుకున్న పోరాట బాటను వీడలేదు. మూడుసార్లు ఎంఎల్ఏగా, ఓసారి ఎంఎల్సీగా పనిచేసినా ఆయన జీవితం నిరుపేదగానే సాగింది. చాలామందికి పదవి అలంకారమైతే, పదవికే ఆయన అలంకారం అయ్యారు. బాపనయ్య కృష్ణాజిల్లా మోపిదేవి మండలం నాగాయతిప్పలో ఓ నిరుపేద దళిత వ్యవసాయ కార్మిక కుటుంబంలో 1919లో జన్మించారు. తల్లిదండ్రులు సోమమ్మ, రామస్వామి. మాకినేని బసవపున్నయ్య స్ఫూర్తి ఆయనను కమ్యూనిస్టు పార్టీవైపు ఆకర్షింపచేసింది. కుల పీడనకు వ్యతిరేకంగానూ, సామాజిక న్యాయం సాధనకూ పోరాడుతున్న ఎర్రజెండాను బాపనయ్య దళితవాడలన్నింటా ఎగుంవేశారు. దళితుల సామాజిక, ఆర్థిక, సమానత్వం కోసం పోరాడారు. కాకినాడ పిఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతూ 1938 నుంచి విద్యార్థి ఉద్యమంలో పనిచేశారు. తరువాత 1940లో చదువు పూర్తయ్యాక స్వగ్రామం చేరి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం స్వీకరించారు. దివి తాలూకాలో చల్లపల్లి నారాయణరావుతో కలిసి వ్యవసాయ కార్మికసంఘాన్నే ర్పరిచారు. 1941 జూన్‌లో వెంట్రప్రగడలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా ప్రథమ మహాసభలో కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1942 నుంచి చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా మంగళాపురంలో ముదిరాజులకే బంజరు చెందేటట్లు సాగిన పోరాటానికి చండ్ర రాజేశ్వరరావు, చల్లపల్లి నారాయణ రావుతోపాటు నాయకత్వం వహించారు. ఆ పోరాటంలో లాఠీ దెబ్బలు తిన్నారు. గుర్రాలతో తొక్కించబడ్డారు. 1946లో 17 వేల ఎకరాల చల్లపల్లి జమీందారీ భూముల్లో 'గట్ల ఉద్యమానికి' కృషి చేశారు. 1947లో రాష్ట్రవ్యాప్తంగా పాలేర్ల జీతాల పెంపుదలకూ, పని గంటల తగ్గింపు కోసం జరిగిన పోరాటానికీ నాయకత్వం వహించారు. 1948లో జమీందారీ విధానం రద్దు, దున్నేవాడికే భూమి కోసం ఉవ్వెత్తుగా సాగిన పోరాటాల తరువాతనే భూ సంస్కరణల చట్టాలు, బంజరు భూములను పేదలకు పంచే ఎసైన్‌మెంట్ చట్టాలు, పేదలకు నివేశనా స్థలాలు పంచే భూ సేకరణ చట్టాలు వచ్చాయి. ఆ సందర్భంగా ప్రభుత్వం బాపనయ్యను అరెస్టు చేసి రాజమండ్రి, కడలూరు జైళ్లలో 1951 వరకూ నిర్బంధించింది. 1962లో చైనా-భారత్ యుద్ధ సమయంలో అరెస్టు చేయబడి ఏడాదిపాటు డిటెయిన్ చేయబడ్డారు. 1964లో కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక సందర్భంగా మితవాదాన్ని ఎదిరించి సిపిఎం వైపుకు వచ్చిన 32 మంది జాతీయ కౌన్సిల్ సభ్యుల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి సుందరయ్య, బసవపున్నయ్య, మోటూరు హనుమంతరావు, నండూరి ప్రసాదరావు, బాపనయ్య ఉన్నారు. సిపిఎం ఆవిర్భావాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం వాళ్లను 1964 నుంచి 1966 వరకూ హైదరాబాద్ సెంట్రల్ జైలులో ఉంచింది. 1967లో పార్టీలో నక్సలైట్ విచ్ఛిన్నాన్ని ఎదురించారు. కష్టజీవులను సిపిఎం వెనుక నిలిపారు. అత్యవసర పరిస్థితి కాలంలో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ప్రజాఉద్యమాలపై జరిపిన దమనకాండనూ, నక్సలైట్ల పేరుతో వందలాది మంది యువకుల కాల్చివేతనూ, ఆ తరువాత జరిగిన హత్యాకాండనూ ప్రజల దృష్టికి తీసుకురావడానికి, భార్గవ కమిషన్‌ను వేయించడానికి సుందరయ్యతో కలిసి బాపనయ్య ఎంతగానో కృషి చేశారు. 1977 నవంబర్ 19న వచ్చిన ఉప్పెనలో దివిసీమలో 10 వేల మంది చనిపో యినప్పుడు సుందరయ్య, బసవపు న్నయ్య, జ్యోతిబసుల సహకారంతో పార్టీ ఆధ్వర్యంలో కోడూరు, నాగాయ లంక, బందరు శారదానగర్‌లలో రెండు నెలలపాటు అవిశ్రాంతంగా సహాయ పునరావాస కార్యక్రమాలను నిర్వహించారు. పార్టీలో ఆయన పలు బాధ్యతలు నిర్వహించారు. 1943 నుంచి 1945 వరకూ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడుగా, 1945 నుంచి 1962 వరకూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, 1958 నుంచి 1964 వరకూ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నారు. 1964 నుంచి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా పనిచేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గానూ, కార్యదర్శిగానూ చివరివరకూ పనిచేశారు. 1952, 1962, 1978లలో శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. 1968-1972 వరకూ శాసనమండలి సభ్యులుగా పనిచేశారు. శాసనసభ్యుడిగా, శాసనమండలి సభ్యుడిగా వచ్చిన జీతాలను పార్టీకి ఇచ్చివేశారు. పార్టీ ఇచ్చే కొద్దిపాటి అలవెన్సుతోనే జీవితాన్ని గడిపారు. అవిశ్రాంత పోరాట యోధుడు బాపనయ్య తన 58వ ఏట 1978 మార్చి 25 రాత్రి హైదరాబాద్‌లో వైద్య చికిత్స పొందుతూ కన్నుమూశారు.

- యద్దనపూడి మధు,

- సిపిఎం కృష్ణాజిల్లా కమిటీ సభ్యులు

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మెడికల్ షాప్ యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, కస్టమర్లతో సత్సంబంధాలు కలిగి వ్యాపారాలు కొనసాగించాలని రిటైర్డ్ ఆంధ్రప్రదేశ్ డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ పరుచూరి రాంబాబు అన్నారు.ఆదివారం మచిలీపట్నంలోని వేమూరి వెంకట సుబ్బయ్య కళ్యాణమండపంలో ది కృష్ణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక, జనరల్ బాడీ మీటింగ్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పరుచూరి రాంబాబు పాల్గొని కష్ణా జిల్లాలోని మెడికల్ షాప్ యజమానులకు పలు సలహాలు సూచనలు చేశారు. నూతన కమిటీకి ఎంపిక పత్రాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.జిల్లాల పునర్విభజన అనంతరం నూతనంగా ఏర్పడిన ది కష్ణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మచిలీపట్నానికి చెందిన బి.నారాయణ భట్టు, జనరల్ సెక్రెటరీగా గుడివాడకు చెందిన పెరుమాళ్ళ వెంకటేశ్వరరావు (గుప్తా), ట్రెజరర్ గా మచిలీపట్నానికి చెందిన తోట శ్రీనివాసరావు వీరితోపాటు వైస్ ప్రెసిడెంట్ లను, జాయింట్ సెక్రెటరీలను, ఆర్గనైజింగ్ సెక్రటరీలను, ఈసీ నెంబర్స్ ను సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూతన ఏర్పడిన కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం నూతన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆంధ్రప్రదేశ్ డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ సురేష్ బాబు, కష్ణాజిల్లాలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అన్ని మండలాల సభ్యులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ల్యాండ్ టైటిలింగ్ పేరుతో మూకుమ్మడి హత్యలు : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల సిరాస్తులను లాక్కునేందుకు జగన్‌రెడ్డి కుట్ర పన్నారని టిడిపి నాయకులు ఆరోపించారు. ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో ప్రజల మానప్రాణ ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులను దోచుకుంటున్న వైసిపి నాయకులు ఇప్పుడు ప్రజల చిరాస్తులపై పడ్డారన్నారు. ప్రజల ఆస్తులను లాక్కుంటూ మూకుమ్మడి ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, బండే రాఘవ, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, ఘంటసాల రాజమోహన్రావు, ఎలవర్తి చిన్న, రేపల్లె కృష్ణారావు, తండు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సిఎఎకు వ్యతిరేకంగా కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : పౌరసత్వ చట్ట సవరణ (సిఎఎ) నిబంధనలను ప్రకటించడానికి సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, దీనివల్ల భవిష్యత్తులో మరింత ప్రమాదం రాబోతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మణస్వామి అన్నారు. ఆదివారం ఆత్కూరు, పద్దావుటపల్లి గ్రామాలలో ముస్లింల నివాస ప్రాంతం లో సిఎఎని వ్యతిరేకించాలనే కరపత్రాలు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా లక్ష్మణస్వామి మాట్లాడుతూ సిఎఎ అమలు వెనుక మతపరమైన అంశం దాగి ఉన్నదని, దీనిని అందరూ అర్థం చేసుకుని సిఎఎ అమలు ను వ్యతిరేకించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్, మండల పార్టీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, మండల నాయకులు కె రామరాజు, కె వి రమణ, రాఘవులు స్థానిక మహిళలు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు



సుప్రీంకోర్టు న్యాయమూర్తికి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

మోపిదేవి ఆలయంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎస్.వి.ఎన్ బట్టి ఆదివారం దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చిన న్యాయమూర్తికి ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో న్యాయమూర్తి ఎస్.వీ.ఎన్ బట్టి పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ పండితులు ప్రత్యేక పూజలు చేశారు. న్యాయమూర్తి బట్టికి చక్రధరరావు స్వామి వారి చిత్రపటాన్ని అందించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా కోర్టు న్యాయమూర్తి అరుణ సాహిత, హైకోర్టు వివిధ విభాగాల రిజిస్ట్రార్లు ఉన్నారు.



స్వామివారి కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల పరిధిలోని యార్లగడ్డ గ్రామంలో కొలువుతీరిన శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీ వేణుగోపాల స్వామి వార్ల వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఆధ్వర్యంలో ఆలయంలో శనివారం రాత్రి కల్యాణాన్ని అర్చకుల వేద మంత్రాల నడుమ శ్రీ స్వామి, శ్రీ అమ్మవార్ల కళ్యాణాన్ని భక్తుల భక్తి పారవశ్యాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ స్వామివార్ల కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు .కళ్యాణాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు. ఆలయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఆలయం ఎదుట విద్యుత్తు అలంకరణతో ఏర్పాటు చేసిన వినాయకుడు, శ్రీకష్ణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, వెంకటేశ్వరస్వామి, కనకదుర్గమ్మ అమ్మవార్ల ప్రతిమలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపి భారీ కుంభకోణం : కాంగ్రెస్

ప్రజాశక్తి-గన్నవరం : ఎన్నికల బాండ్ల పేరుతో బీజేపీ భారీ కుంభకోణానికి పాల్పడిందని, బ్లాక్మెయిల్ చేసి.. దోపిడీ చేసిందని, దేశంలో 370 ఎంపీ స్థానాలు వస్తాయని పగటి కలలు కంటోందని కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వింతా సంజీవరెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల బాండ్లు అనేది బీజేపీకి చెందిన ఒక భారీ కుంభకోణం, దోపిడీ రాకెట్ అని అన్నారు. ఎన్నికల బాండ్ల రూపంలో కాషాయ శిబిరం దోపిడీ, బ్లాక్మెయిల్ రాకెట్ను బహిర్గతం చేయడానికి ప్రతిపక్ష పార్టీలకు ఏడు దశల ఎన్నికలు ఒక వరం అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోతుందనీ పేర్కొన్నారు.ఎన్డీఏకు సీబీఐ, ఈడీ, ఇన్కమ్ ట్యాక్స్ ల మద్దతు ఉంటే. 'ఇండియా' బ్లాక్ కి బహుజనుల మద్దతు ఉందనీ అన్నారు.

వామపక్ష అభ్యర్థులను గెలిపించండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఉయ్యూరు

ప్రజావాణిని అసెంబ్లీలో వినిపించాలంటే రానున్న ఎన్నికల్లో వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఉయ్యూరులోని స్థానిక శ్రామిక భవన్‌లో సిపిఎం పెనమలూరు నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపితో అంటకాగుతున్న రాజకీయ పార్టీలను ఓడించాలన్నారు. రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని అన్నారు. ప్రభుత్వ రంగం సంస్థలను పరిరక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. దేశాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెట్టే విధానాలను అడ్డుకోవాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపికి రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైసిపిలు మద్దతు తెలపడం దుర్మార్గమని, రానున్న ఎన్నికల్లో ఈ పార్టీలకు ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కంకిపాడు మండల కార్యదర్శి టి.నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోసూరి శివనాగేందర్‌రావు, పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేష్, నాయకురాలు బి.కీర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు

గంట వ్యవధిలోనే బాలుడి ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి-భవానీపురం: భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో వెల్లంపల్లి కాలనీలో నివాసం ఉండే పునుగుపాటి రాణి కొడుకు నాలుగు సంవత్సరాల బాబు ఆదివారం తప్పిపోయాడు. వెంటనే భవానీపురం పోలీసులను కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. సకాలంలో స్పందించిన సీఐ వి.కృష్ణబాబు ఒక గంట వ్యవధిలో తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. దీంతో బాధిత తల్లిదండ్రులు భవానిపురం సీఐ కష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాబు తప్పిపోయాడని పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసిన వెంటనే చాలా తొందరగా భవానిపురం పోలీసులు స్పందించటం పట్ల బాలుడు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సహజ సిద్ధ రంగులతో హోలి జరుపుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: రాధా కృష్ణుల ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకునే అతి ముఖ్యమైన హోలీ పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆకాంక్షించారు. హోలీ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకుని సంప్రదాయ బద్ధంగా రసాయన రహిత రంగులతో జరుపుకోవాలన్నారు. ప్రతిఒక్కరి జీవితం ఇంద్రధనస్సులో ఉండే సప్తవర్ణ శోభితం కావాలన్నారు. సుఖ సంతోషాలు వెల్లి విరియాలని ఆకాంక్షించారు.

ఎన్‌సిసి ఉద్యోగుల సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఎన్‌సిసి ఉద్యోగుల రాష్ట్ర అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని, రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా విశాఖపట్నం కు చెందిన ఎం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కర్నూలు ఎన్సిసి గ్రూపుకు చెందిన నాగేంద్రప్రసాద్, కోశాధికారిగా విజయవాడకు చెందిన శ్రీ జీవీకే దుర్గాప్రసాద్ మరియు వారి కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి పి.రాజశేఖర్ తెలిపారు. విజయవాడ గాంధీ నగర్‌లోని ఎన్జీవో హోమ్‌లో రాజశేఖర అధ్యక్షతన జరిగిన ఎన్సిసి ఉద్యోగుల రాష్ట్ర సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్సిసి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరవడం ఆనందంగా ఉందని, కొత్తగా ఏర్పడిన కార్యవర్గం ఉద్యోగుల మనోభావాలకు అనుగుణంగా వారి శ్రేయస్సుకే నిలబడాలని, కోరారు. ఎన్జీవో సంఘం ఎన్సిసి ఉద్యోగులకు ఎల్లప్పుడూ చేదోడు వాదోడుగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి శ్రీపీ రాజశేఖర్ సహా ఎన్నికల అధికారి మధుసూదన్ శ్రీ విద్యాసాగర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు.



మొదటిపేజీ తరువాయి

ఎలక్షన్ సీజర్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి

వేగంగా కచ్చితత్వంతో అప్‌లోడ్ చేయాలని సూచించారు. రోజువారీ సీజ్‌ల సమాచారాన్ని సంబంధిత నియోజకవర్గాల ఆర్‌వోలకు కూడా పంపాలన్నారు. నివేదికల రూపకల్పనపైనా దష్టిసారించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాస్థాయి గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీ కార్యకలాపాలు మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, ఆర్‌డీవోలు బీహెచ్ భవానీ శంకర్, కె.మాధవి, రవీంద్రరావు, ఏడీసీపీ ఎం.కృష్ణమూర్తి నాయుడు, ఎల్‌డిఎం కె.ప్రియాంక పాల్గొన్నారు.

2025 నాటికి క్షయ నివారణే లక్ష్యం

వెల్లడించారు. ప్రివెంటివ్ థెరఫీకి ప్రత్యేక ప్రణాళికలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంవో డాక్టర్ శోభారాణి, వాసవ్య మహిళా మండలి సెక్రటరీ డాక్టర్ జి.రష్మి, డీటీసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.గుణశ్రీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుంచి డాక్టర్ ప్రమోద్ చలసాని, ప్రముఖ ఊపిరితిత్తుల డాక్టర్ డా. రవీంద్రనాథ్ పాల్గొన్నారు. అనంతరం క్షయ నివారణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను సత్కరించారు.

మాటల యుద్ధం

బొండా ఉమ ఒక సారి గెలిచారు. అయితే గెలిచిన అనంతరం ఎవరి ఓట్లతోనైతే గెలిచారో వారి సమస్యలను విస్మరించి, ప్రజాప్రతినిధుల సొంత అజెండా, వారి వ్యక్తిగత ప్రయోజనాలు నెరవేర్చుకోవడం, భూముల దందా, ఆస్తులను కూడబెట్టుకోవడం, పోగేసుకున్న వందల కోట్లతో ఎన్నికల సమయంలో ఓటర్లను వివిధ రూపాల్లో ప్రలోభాలకు గురి చేస్తూ తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్న ఓ విచిత్రమైన నాటకీయ పరిణామం ప్రస్తుతం నియోజకవర్గంలో నడుస్తుందని చెప్పక తప్పదు. నియోజకవర్గంలో 2.73 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. అనేక సమస్యలు దశాబ్దాల తరబడి ఎదరుచూస్తూనే ఉన్నాయి. నిధులు లేక, శంకుస్థాపనలకే పరిమితం అయినవి కొన్ని ఉండగా, మరికొన్ని శిలాఫలకాలకే పరిమితం అయ్యి వెక్కిరిస్తున్నాయి. గుణదల ఫ్లైఓవర్ 15 ఏళ్ల నుంచి మొండిగోడలకే పరిమితం అయింది. సింగ్‌నగర్ రెండో ఫ్లైఓవర్, మధురానగర్, వాంబేకాలనీ ఆర్‌యుబిలు, నగరంలోని అంతర్గత రహదారుల విస్తరణ, ఫ్లైఓవర్లు, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పథకం, నేటికీ అందని కృష్ణా వాటర్, దెబ్బతిన్న వృత్తులు, తగ్గిపోతున్న వేతనాలు, కూలిరేట్లు, పెరిగిన ధరలు, కుటుంబాలు గడవక అల్లాడుతున్న పేద ప్రజలు వీటన్నింటిపై వైసిపి, టిడిపి అభ్యర్థులు కానీ, ఆ పార్టీలు కానీ ప్రస్తావిస్తున్న పరిస్థితిగానీ...గెలిచిన తరువాత కనీసం వాటిపై దృష్టి సారించిన పరిస్థితిగానీ లేదు. మరొక వైపు ప్రజల సమస్యలు, వారి బాధలు, పేరుకుపోయిన సమస్యలు, నిలిచిపోయిన అభివృద్ధి పనుల పరిష్కార మార్గాలు, ఆయా ప్రభుత్వాల విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రత్యమ్నాయ దిశగా సిపిఎం ప్రజల ఆలోచనను చూరుగొనే స్థితిలో ఎక్కడికక్కడ ఆందోళనలు నిర్వహిస్తూ విలక్షణమైన రీతిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తోంది.

వ్యవస్థలను నిలబెట్టేది మీడియానే

ఐజెయు అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-విజయవాడ: సమాజంలో మార్పు తీసుకురాగల శక్తి జర్నలిజానికి ఉందని, దిగజారిపోతున్న వ్యవస్థలను నిలబెట్టేది మీడియానే అని ఇండియా జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) జాతీయ అధ్యక్షులు తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో 'సార్వత్రిక ఎన్నికలు మీడియా పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు అధ్యక్షతన స్థానిక గాంధీనగర్‌లోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన సదస్సులో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి వందల కోట్లు ఖర్చు చేస్తున్నా ఎన్నికల సంఘం కళ్లకు గంతలు కట్టుకున్నట్లు వ్యవహరిస్తుందన్నారు. మీడియాలో వార్తలు వస్తున్నప్పటికీ వాస్తవాలను బయటపెట్టటానికి సంకోచిస్తుందన్నారు. ఎన్నికల్లో డబ్బు ప్రాధాన్యత పెరిగిందని ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కనీస ఖర్చు రూ.10,702 కోట్లు ఉందన్నారు. రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బ్యాండ్స్ ద్వారా డబ్బు సమకూరుతుందన్నారు. అంతేకాకుండా ఐటీ, ఈడీ, సీబీఐ సంస్థల దాడుల చేయటం ద్వారా కూడా వేల కోట్ల రూపాయలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి డబ్బులు సమకూరుతున్నాయని చెప్పారు. ఐజేయూ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ మీడియా కమీషన్, వేజ్‌బోర్డు ఏర్పాటు, జర్నలిస్టులకు రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. మీడియాలో రూ.3లక్షల కోట్లు పెట్టుబడులు ఉన్నాయని వాటిలో 86 శాతం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేతిలో ఉన్నట్లు చెప్పారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్‌లు ప్రసంగించారు. ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షులు చావా రవి అతిథులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఎస్‌కే బాబు, రామసుబ్బారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు ఏల్చూరి శివ, విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కంచర్ల జయరాజు, కార్యదర్శి దాసరి నాగరాజు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఫొటో జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శి రూబిన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి తొలిసారి విజయవాడకు వచ్చిన కె.శ్రీనివాసరెడ్డిని జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. విశాలాంధ్ర సంపాదక మండలి చైర్మన్ కె.రామకృష్ణ, విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ల నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్లున్నూ, కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, పోరంకి గ్రామ కాపురస్తులు సుంకర నాగేశ్వరరావు గారి కుమారుడు సుంకర అరవిందబాబు గారి సంజాయిషీపై యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా :-

నా క్లయింటు, యీ దిగువ షెడ్యూలు దాఖలా ఎన్.టి.ఆర్.జిల్లా. విజయవాడ సిటి, అయోధ్యనగర్ ఆర్.యస్.నెం. 97/6 దాఖలా 252 చ.గజముల ఖాళీ నివేశన స్థలము రూ.40,00,000/- (అక్షరాలా నలుబది లక్షల రూపాయలు)లు కొనుగోలు చేయుటకు మోరపాక రామలింగేశ్వర శర్మ గారి కుమారుడు సూర్య భగవాన్ గారితో బేరం కుదుర్చుకుని, ది.27-02-2024వ తేదిన రూ.10,00,000/-లను బయానా గా చెల్లించి అదేతేదిన అస్వాధీన విక్రయ ఎగ్రిమెంటును పొంది యున్నారు. సదరు ఎగ్రిమెంటు షరతుల ప్రకారంగా నా క్లయింటు శేషించిన క్రయ ధనం చెల్లించి సదరు మోరపాక సూర్య భగవాన్ గారి వద్ద నుండి రిజిష్టరు విక్రయ దస్తావేజును పొందవలసిన వారైయున్నారు. నా క్లయింటు శేషించిన క్రయ ధనం చెల్లించుటకు వుండి యున్నాడు. సదరు ఆస్థిపై ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు వున్నయెడల వారం రోజులలోపు లిఖితపూర్వకంగా నాకు గాని, నా క్లయింటు గాని తెలియపరచగలరు. లేనియెడల సదరు ఆస్థి నిర్వివాద ఆస్థిగా భావించి నా క్లయింటు సదరు ఆస్థిని రిజిష్టరు పొందగలడు. దర్మిలా వచ్చు అభ్యంతరములు నా క్లయింటు హక్కులకు ఎవిధంగాను భంగపరచజాలవు యవన్మందికి యీ నోటీసు ద్వారా తెలియజేయటమైనది.

నోటీసు షెడ్యూలు ఆస్థి : ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ సిటి, అయెధ్యనగర్ ఆర్.యస్.నెం. 97/6 దాఖలా 252 చ.గజముల ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు:-** తూర్పు : వందనపు సత్యనారాయణ గారి స్థలం. దక్షిణం: శిష్టా వెంకటేశ్వరు గారు విక్రయించిన స్థలం. పడమర: వెంకట్రామరాజు వగైరాల స్థలం. ఉత్తరం: బుడమేరు పొరంబోకు స్థలం.

నూజివీడు
ది.23-03-2024

మడుపల్లి మధు రవిశంకర్, న్యాయవాది, నూజివీడు, సెల్ : 94411 75909.

తాగునీటి ఎద్దడి

- తగ్గిన తలకటూరు సమ్మర్ స్టోరేజ్
- వేసవి ప్రణాళిక రూపొందించడంలో విఫలం



మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ వద్ద నీటిని నింపుకుంటున్న మంచినీళ్లు ట్యాంకర్

ప్రజాశక్తి-పెడన : నాయకుల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గ ప్రజలకు గుక్కెడు తాగునీరు దొరకని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంటోంది. నాయకులు మాత్రం ప్రచారాల్లో పూర్తిస్థాయిలో తాగునీరు అందిస్తామని ప్రగల్భాలు పలుకుతున్న ఆచరణలో మాత్రం కనీసం రోజు విడిచి రోజు కూడా విడుదల చేయలేని దినస్థితికి తయారయ్యిందంటే ప్రజలపై ఎంత బాధ్యత ఉన్నదో తేటతెల్లమవుతుంది. ముందస్తు చర్యలు చేపట్టడంలో సరైన ప్రణాళిక, తీసుకోవలసిన జాగ్రత్తలు, రానున్న వేసవిని దష్టిలో ఉంచుకుని సరైన ప్రణాళిక రూపొందించడంలోనూ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ఫలితంగా వేలాది మందికి రానున్న వేసవిలో గుక్కెడు నీరు అందించలేని దౌర్భాగ్య పరిస్థితి నియోజకవర్గంలో నెలకొంది.వివరాల్లోకెళితే నియోజకవర్గం పరిధిలోని పెడన, బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల్లో ఇప్పటికే దాహం కేకలతో విలవిలలాడి పోతున్నారు. ఈ నేపథ్యంలో ఎండాకాలం రాకముందే తలకటూరు సమ్మర్ స్టోరేజ్‌లో నియోజకవర్గానికి తాగునీరు రీడింగ్ తక్కువ ఉండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. మరోవైపు ఎన్నికలు సమీపించడంతో అటు రాజకీయ నాయకులు కూడా అధికారులపై పూర్తిస్థాయిలో తాగునీరందించాలని ఒత్తిళ్లు తీసుకొస్తున్నారు.

ఆ 27 గ్రామాల పరిస్థితి ఏమిటి..?

సాక్షాత్తు ఉన్నతాధికారులే గత వారం రోజులు క్రితం నియోజకవర్గం లోని 27 గ్రామ పంచాయతీల్లో తాగునీటి సమస్యతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని వారికి పూర్తి స్థాయిలో ట్యాంకర్ల ద్వారా అయినా తాగునీరు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. వీటిలో కృత్తివెన్ను మండలం ఇంతేరు, ఉప్పులూరు, రామపురం, సీతారామపురం, మాట్లం అలాగే బంటుమిల్లి మండలంలోని నరసప్ప చెరువు, చౌరంపూడి, మల్లంపూడి, కొత్తూరు అలాగే పెడన మండలంలోని కమలాపురం,కవి పురం, నేలకొండపల్లి, పెనుమల్లి, ఎస్వీ పల్లి లతోపాటు మరో 13 పంచాయతీల్లో తాగునీటి ఎద్దడి ఉందని ఉన్నతాధికారులే సమావేశం నిర్వహించారు. వీటికి పూర్తిస్థాయిలో తాగునీరు అందించాలని ఆదేశాలు కూడా జారీ చేశారు. అయితే ఆదేశించిన వారం రోజులకే తలకటూరు సమ్మర్ స్టోరేజ్‌లో నీటిమట్టం తగ్గిపోవడంతో కింది స్థాయి అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటివరకు మున్సిపాలిటీ పరిధిలోని రోజు విడిచి రోజు తాగునీరు అందించగా అలాగే రూరల్ ప్రాంతాల్లో రెండు రోజులకు ఒకసారి విడుదల చేస్తున్నారు. అయితే మరో వారం పది రోజుల్లో పట్టణ పరిధిలో రెండు రోజులకు ఒకసారి, గ్రామీణ ప్రాంతాల్లో నాలుగు రోజులకు ఒకసారి పైపులైన్లు, వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. దీనిపై మున్సిపల్ కమిషనర్ బి వెంకట రామయ్య ను వివరణ కోరగా మరో రెండు రోజుల్లో సమ్మర్ కోల్డ్ స్టోరేజ్ లోని నీటిమట్టన్ని చూసి ఉన్నతాధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసిన అనంతరం నిర్ణయం తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

ఘనంగా మట్టల ఆదివారం



గుడివాడలో...

ప్రజాశక్తి - గుడివాడ : క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే మానికొమ్మల (మట్టల) ఆదివారాన్ని స్థానిక ఏలూరురోడ్డు, కోతిబొమ్మ సెంటర్, రైల్వేస్టేషన్ రోడ్డులోని మౌంట్ కార్మెల్ చర్చి, చిన్న తేరేజమ్మ, సియస్ఐ దేవాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం స్థానిక ఏలూరు రోడ్డులోని మౌంట్ కార్మెలమాత (ఆర్‌సిఎం-1) దేవాలయం ఆధ్వర్యంలో ఫాదర్ బియాంకి బాలికోన్నత పాఠశాల నుండి వర్లబజార్, గుడ్‌మెన్ పేటలోని ఆర్‌సిఎం-2 బాపూజీ నగర్ నుండి దేవాలయం వరకు, సియస్ఐ చర్చి ఆధ్వర్యంలో రైల్వేస్టేసన్ రోడ్డు నుండి నెహ్రూచౌక్ వరకు ఆర్‌సియం, సియస్ఐల ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు మట్టలను పట్టుకుని యూదులరాజుకు జయహో అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపులు నిర్వహించారు. అనంతరం గుడివాడ 1,2 విచారణకర్తలు ఫాదర్ గుజ్జులమైకేల్, ఫాదర్ మందపాటి లూయిస్, ఫాదర్ జాన్‌హరిష్, బిషప్‌హోస్ ఫాదర్ భానులు దివ్వ పూజాబలులను అర్పించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** యెరుషలేము వీధుల్లో ఏసుప్రభువు ప్రయాణం చేసిన రోజునే మట్టల ఆదివారం అని పిలుస్తారని పాస్టర్ పి .ఎస్ .దేవదాస్ అన్నారు. మట్టల ఆదివారం పురస్కరించుకుని మండలంలోని ప్రార్థన మందిరాల్లో మట్టల ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కృపా సువార్త ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాన రహదారులు మట్టలు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆర్.సి.యం, విశ్వాసుల సంఘం కవుతం, బాప్టిస్ట్ చర్చ్, సి ఎస్ ఐ, పలు సంఘాల పాస్టర్లు ప్రభాకర్ రావు, డాక్టర్ ప్రకాష్, ప్రేమ్ కుమార్, పి సురేష్ బాబు, జయరాజు, శ్వాసులు ఆయా చర్చల్లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** మండలంలోని క్రైస్తవ ప్రార్థన మందిరాలలో మట్టల ఆదివారం పండుగను ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు మట్టలు పట్టుకొని వీధులలో ప్రదర్శన చేశారు. మండల పరిధిలోని వెలువోలులో బేతని రూపాంతర దేవాలయం ఆధ్వర్యంలో దైవ సేవకులు రెవ. యర్రగుంట ప్రసాద రావు, దైవ సేవకులు మధు గ్రామస్తులకు దేవుని రక్షణ సువార్త తెలియజేశారు. సంఘ కాపరి యర్రగుంట మధు, బేతనీ సంఘ సండే స్కూల్ పిల్లలు, యూత్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మండలం క్రీస్తు చూపిన మార్గంలో అందరూ నడవాలని మేజర్ విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన పెదపారు పూడి రక్షణ సైన్యం దేవాలయంలో మట్ల ఆదివారం ఘనంగా నిర్వహించారు. మేజర్ యు.విజయకుమార్ మాట్లాడుతూ దావీదు కుమారుడా జయం జయం అంటూ గ్రామ పురవీధుల్లో ర్యాలీగా నిర్వహించారు. అలాగే ఎలమర్రు వానపాముల ఈదుల మద్దాలి వెంట్రుప్రగడ, భూషణగోళ్ళ దోసపాడు తదితర గ్రామాలలో మట్లాదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు దగాని జోసఫ్, నత్తాభూషణ్ కుమార్, గూడపాటి భాస్కరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మండలంలోని మేడూరు, వీరంకి, తాడంకి, మంటాడ గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. మేడూరు సిబిసిఎన్సి చర్చిలో రాజరత్నం, వీరంకి లాకు పెంతుకోస్తు చర్చిలో చౌటుపల్లి వినోదంరావు, పైడికొండలపాలెం ఆర్.సి.యం చర్చిలో ఏసు పాదం తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ శివారు కోటగిరి లంకలో గల ఆర్.సి.యం చర్చ్ ఆధ్వర్యంలో మ్రాను కొమ్మల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చి విచారణ గురువు ఫాదర్ సురేష్ మెర్లో ఆధ్వర్యంలో స్థానిక సంఘస్తులు విచారణకు అనుబంధంగా ఉన్న 14 సంఘాల విశ్వాసులు రాను కొమ్మలను చేతబట్టి కల్వరి పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. విచారణ గురువు ప్రార్థనతో ప్రారంభమైన ఊరేగింపు పురవీధుల గుండా దేవాలయ ప్రాంగణానికి చేరుకుంది. దారి పొడవునా క్రైస్తవ విశ్వాసులు విచారణ గురువులకు శివాజీలు పరచి పువ్వులు జల్లుచూ ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ చాకో సిస్టర్లు సంఘ పెద్దలు వివిధ సంఘాలకు చెందిన 2000 మంది విశ్వాసులు పాల్గొన్నారు.



పెదపారుపూడిలో...



ఎనికేపాడులో యార్లగడ్డ పర్యటన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం, ముస్తాబాద గ్రామం నుండి వివిధ సామాజిక వర్గాలకు చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు ఆదివారం టిడిపిలో చేరారు. వారికి నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎనికేపాడు గ్రామం కాలువ గట్టు ప్రాంతంలో యార్లగడ్డ వెంకట్రావు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రజలపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో జె. వెంకటేశ్వరావు, బోడపాటి రవికుమార్, పాలడుగు మల్లికార్జున రావు, కొసరాజు సాయి రామ్, కడియాల రాజా ఆరుమాళ్ళ కృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిష్టి

మతతత్వాన్ని రెచ్చగొడుతున్న బిజెపి

ప్రజాశక్తి దుగ్గిరాల : దేశ పునాదులు లౌకిక తత్వం మీద ఆధారపడి ఉన్నాయని లౌకిక తత్వంతో అందరినీ కలుపుకొని పోవాలని లేకుంటే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం నెరవేరుతుందని ఆవాజ్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చిష్టి అన్నారు. మండల కేంద్రం దుగ్గిరాల ముర్తుజా నగర్ షాదీఖానాలో బిజెపి తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ)కు వ్యతిరేకిస్తూ ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిష్టి మాట్లాడుతూ దేశంలో 80 శాతం వరకు ఉన్న హిందువులు ముస్లింలకు వ్యతిరేకం కాదన్నారు. ఢిల్లీ అల్లర్లలో ముస్లింలకు హిందువులు రక్షణ కల్పించారని ఒక శాతం ఉన్న ఆర్‌ఎస్‌ఎస్ వారే ముస్లింలకు వ్యతిరేకం అన్నారు. 10 సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న బిజెపి అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైనదని ఎన్నికల ముందు ప్రజల దృష్టి మళ్లించేందుకు సిఏఏను ముందుకు తీసుకొచ్చిందన్నారు. కులాన్ని అడ్డంగా పెట్టుకుని బిజెపి అధికారంలో కొనసాగుతుందని విమర్శించారు. మానవత్వాన్ని పక్కనపెట్టి మతతత్వాన్ని ప్రోత్సహిస్తుందని ఎద్దేవా చేశారు. దేశం ప్రమాదంలో ఉందని ప్రజలకు అండగా ఉండే వారికి ఓటు వేయాలన్నారు. గెలుపు ఓటములు ముఖ్యం కాదని బలమైన గా శక్తిగా ఎదగాలన్నారు వామ్మపక్షలు లౌకిక పార్టీలను ప్రతిష్ట పరచుకోవాల్సిన అవసరం వచ్చిందని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అధికార పక్షం ప్రతిపక్షం రెండు పార్టీలు బిజెపికి తొత్తులుగా మారాయి అన్నారు. సిఐటియు జిల్లా నాయకుడు మహమ్మద్ సలీం మాట్లాడుతూ బిజెపి రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఒక ముస్లింలే కాదు అన్ని జాతుల వారిని హింసిస్తుందని అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ధరలు పెరిగిపోయాయని అనేక సమస్యలు ఉన్నప్పటికీ ప్రజల మధ్య విభేదాలు పెట్టడం అజెండాగా పెట్టుకుందన్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు వస్తే అక్కడ ఒక సమస్యను లేవనెత్తి లాభం పొందే ప్రయత్నం చేస్తుందన్నారు. లౌకిక పార్టీలకు ఓటు వేస్తే గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు జెట్టి బాలరాజు, వై బ్రహ్మేశ్వర రావు, సిహెచ్ పోతురాజు, బి అమ్మిరెడ్డి, అలీనగర్ మసీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ ముర్తుజా నగర్ కమిటీ అధ్యక్షులు షేక్ కరీముల్లా స్థానికులు షేక్ సుభాని మహమ్మద్ సాదిక్ షేక్ బాషా షేక్ ముర్తుజా షేక్ మీరావలి పాల్గొన్నారు.

రవిని కలిసిన కేశినేని చిన్ని



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదివారం మాజీ శాసన సభ్యులు యలమంచిలి రవిని పటమటలోని ఆయన నివాసంలో కలిశారు. గతంలో ప్రజారాజ్యం తరపున విజయవాడ తూర్పు నియోజక వర్గం నుండి రవి శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. పటమట, కృష్ణలంక ప్రాంతాలలో రవికి మంచి పట్టు ఉంది. ప్రస్తుతం ఎన్నికలు సమీ పించడంతో, టిడిపి అభర్థిగా ఉన్న శివనాథ్ కలవడం చర్చనీయాంశమైంది.

మైత్రీ మూవీస్ ప్రత్యేక కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ బుల్లి తెరపై కూడా పలు వినోద కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఇందులో భాగంగానే ఈనెల 25వ తేదీ నుండి జీ తెలుగు ఛానల్‌లో మా అన్నయ్య పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుందని చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనూరాధ గూడూరు తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు.

నగరంలో అంబటి సిల్క్స్ ప్రారంభం



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టిక్కిల్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబటి వస్త్రాల యాన్ని అంబటి సిల్క్స్ అధినేత రామకృష్ణ, పారిశ్రామికవేత్త ముత్తవరపు మురళీకృష్ణతో కలిసి విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాత్మానందేంద్ర సరస్వతి మాట్లాడుతూ విజయవాడ మహానగరంలో అంబటి సిల్క్స్‌ను ప్రారంభించామని చెప్పారు. విశాఖలో తమ ఆశ్రమానికి అతి సమీపంలోనే అంబటి సిల్క్స్ ఉందనీ, నాణ్యమైన పట్టు వస్త్రాలకు మారుపేరుగా నిలవాలన్నారు. అంబటి సిల్క్స్ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలన్నారు. అధినేత రామకృష్ణ మాట్లాడుతూ అంబటి సిల్క్స్ విశాఖ లో 2019 లో ప్రారంభం అయ్యిందనీ, విజయవంతంగా విజయవాడ మహానగరంలో కూడా ప్రారంభించామని చెప్పారు. విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామీజీ ఈ కార్యక్రమానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రెండు వేల రూపాయల నుంచి రెండు లక్షల వరకు విలువచేసే అన్ని రకాల వస్త్రాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. కస్టమర్‌కి అనుకూలంగా కస్టమైజ్ చేసే వెసులుబాటు ఉందన్నారు. ఉప్పాడ, మైసూర్, కోయంబత్తూర్ నుండి అన్నీ రకాల వస్త్రాలు ఇక్కడ లభిస్తాయనీ చెప్పారు. అన్ని రకాల చీరలతో పాటు, రెడీ మేడ్స్ కూడా ఉంటాయన్నారు. యువతుల కోసం గాగ్రాస్, లెహంగా డిజైనర్ శారీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. పారిశ్రామికవేత్త ముత్తవరపు మురళీకృష్ణ మాట్లాడుతూ విదేశాల్లో ఫంక్షన్ జరుపుకునే వారు కూడా ఇక్కడికి వచ్చి షాపింగ్ చేస్తారనీ, మహిళలకు అన్ని రకాల వస్త్రాలున్నాయనీ తెలిపారు.

ఆర్‌ఎంపిలకు సత్కారం

ప్రజాశక్తి - నందిగామ : పెత్తం దారులకు, సామాన్యులకు మధ్య యుద్ధం జరుగుతుందని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. నందిగామ పట్టణంలో ఆదివారం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీని నియోజకవర్గ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం (ఆర్.ఎం.పీ డాక్టర్లు) ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నందిగామలో 5 ఏళ్ళ పాలనకు గత టిడిపి పాలనకు వ్యత్యాసాన్ని గమనించాలని కోరారు. సీనియర్ ఆర్‌ఎంపి డాక్టర్లను సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జిల్లా స్థాయి చెస్ పోటీలు

- 13 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎస్.ఆర్.ఆర్. ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పోరంకిలోని గ్రీన్ స్కూల్‌లో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి చెస్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. జిల్లా నలు మూలల నుండి క్రీడాకారులు, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈపోటీలకు గాను 77 మంది క్రీడాకారులు పాల్గొనగా, ఆరు రౌండ్లు విభాగాలుగా పోటీలను నిర్వహించినట్లు కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎన్.ఎం.ఫణికుమార్ తెలిపారు. ఈపోటీలలో వివిధ ఏజ్ కేటగిరిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు 13 మందిని ఎంపికచేశామని, వీరు ఈనెల 31వ తేదీన రాజమండ్రిలో జరుగనున్న రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్‌లో కృష్ణా జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి ఎస్.ఆర్.ఆర్. ఛారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ పి.రేణుక, గ్రీన్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ నిఖిల, కె.శ్రావణి, కృష్ణాజిల్లా చెస్ మేనేజర్ జి.రామకృష్ణ, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ ఎం.ఈ.సుమాన్ రాజు పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు.

విజేతల వివరాలు...

అండర్ -7 బాలుర విభాగంలో కె.సందీప్, బి.అఖిల్‌సాయి, ఎం.ఎన్.వి. జగదీష్ బాబు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. అండర్ - 7 బాలికల విభాగంలో కె.సుహిరిత్, పి.జోష్నిక మొదటి రెండు స్థానాలు సాధించారు. అండర్ -9 విభాగంలో ఎం.కార్తికేయ, టి.ప్రణీత విజేతలుగా నిలవగా, అండర్ -11 విభాగంలో బి. వరుణ్ తేజ్, పి.గీతిక విజేతలుగా నిలిచారు. అండర్ -13 విభాగంలో బి.అశ్రిత్, ఏ.నిషిత శాన్వి, విజయం సాధించారు. అండర్ -15 విభాగంలో ఎం.జితేష్ నాగ్, బి. తన్మయి విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆన్‌లైన్ విభాగంలో జరిగిన పోటీలలో ఎస:న.రోహన్, బి.వశిష్ట, శ్రేయేష్, జితేష్ నాగ్ ఎం విజేతలుగా నిలిచారు.



ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం



పలుచోట్ల మట్టల ఆదివారం

యేసుక్రీస్తు శిలువ మరణానికి ముందు యెరూషలేము ప్రయాణాన్ని పురస్కరించుకుని క్రైస్తవులు మట్టల ఆదివారం నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆదివారం పలుచోట్ల చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, వీధుల్లో సువార్త ప్రకటన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా చర్చిల పాస్టర్లు, సంఘ పెద్దలు, సంఘాల సభ్యులు, చిన్నారులు తదతరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో మట్టలాదివారపు ఊరేగింపు, ఆరాధనలు ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు యెరూషలేము ప్రవేశంను గుర్తు చేసుకుంటూ క్రైస్తవులు జరుపుకునే ఈ వేడుకల ఊరేగింపు ప్రతి గ్రామంలో క్రైస్తవులు పూలతో అలంకరించిన ఈతమట్టలను చేతపట్టుకొని హోసన్న జయం, ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక అని పాటలు పాడుతూ ఉత్సాహంగా ఊరేగింపు నిర్వహిస్తుంటారు. మండల కేంద్రంలో సిఎస్ఐ క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో మట్టలాదివారపు ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రెవ జి.విశ్వనాథ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **విస్సన్నపేట :** తూచిలక గ్రామంలో సిఎస్ఐ దేవాలయంలో మట్టల ఆదివారం పురస్కరించుకొని ప్రత్యేక ఆరాధన నిర్వహించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నల్లగట్ల సుధారాణి, మండల జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర్ రెడ్డి, మండల ఎంపిపి పిల్లి మెర్సీ వనజాక్షి రాజేష్, సర్పంచ్ పంతంగి విజయకుమారి, ఎంపిటిసి సభ్యులు వంకిని సత్యనారాయణ, నెక్కళపు సుబ్బారావు, పాల్గొన్నారు. **వీరులపాడు :** మండలంలోని అల్లూరు ప్యారిస్ ఆధ్వర్యంలో చట్టన్నవరం చౌటపల్లి, జుజ్జూరు గ్రామాల్లో ఆదివారం మట్టల ఆదివారం పండుగను ఘనంగా క్రైస్తవులు నిర్వహించారు. ఈత మట్టలకు వివిధ రకాల పూలు అలంకరించి మట్టలతో వీధి వీధి తిరిగారు. ఈ కార్యక్రమంలో అల్లూరు ప్యారిస్ పాస్టర్ పత్తిపాటి ఆశీర్వాదం చట్టన్న వరం గ్రామ మాజీ సర్పంచ్ మాతంగి విజయ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. **భవానీపురం:** భవానీపురం, వన్‌టౌన్‌లోని పలు చర్చిల్లో మట్టల ఆదివారం కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్.బి.కాలనీలో షారోన్ చర్చి సంఘకాపరి పి.పరిశుద్ధ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నపిల్లలు, యవనస్తులు వీధి వీధిలో సువార్తను ప్రకటిస్తూ తిరిగారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తేజోమయి, డేవిడ్, విజయ్, జోసఫ్, మిల్కా, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. **వత్సవాయి :** మండలంలోని మక్క పేట, మంగోల్లు, వత్సవాయి, ఖమ్మంపాడు, తదితరు గ్రామాల్లో మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాలలో ఆర్‌సిఎం సిఎస్ఐ పెంతుకోస్తు, హెబ్రోన్, ఐపీసీసీ, ఐపిసి, సెవెంత్ డే తదితర సంఘాల చర్చిలలో ఘనంగా మట్టల ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. దావీదు తనయ హొసన్న అని నినాదంతో చర్చలు ఆవరణలో ఘనంగా నిర్వహించారు.



భవానీపురంలో



విస్సన్నపేటలో...



వత్సవాయి

టాటా లైఫ్ ఇన్సూరెన్స్ నూతన పథకం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఎ), రైజింగ్ ఇండియా పేరుతో నూతన పథకం తీసుకు వచ్చినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ హర్షద్ పాటిల్ తెలిపారు. నగరంలోని టాటా లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. నూతన పథకం ద్వారా ఫండ్ రైజింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కొత్త ఫండ్ ఆఫరింగ్ ఈనెల 31వ తేదీ వరకు తెరచి ఉంటుందని తెలిపారు. తమ సంస్థ పాలసీదారులకు శాశ్వత విలువ, రాబడిని అందించడానికి కట్టుబడి ఉందని అందుకు అనుగుణంగా ఎప్పటికపుడు నూతన పాలసీలను తీసుకువచ్చి వినియోగదారులను ఆకట్టుకునేలా తమ సంస్థ పనిచేస్తుందని తెలిపారు.

శామ్‌సంగ్ గెలాక్సీ ఎ 55 విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద ఎలక్ట్రానిక్ బ్రాండ్ శాంసంగ్ గెలాక్సీ నుండి ఏ55 స్మార్ట్ 5జీ ఫోన్‌ను విడుదల చేస్తున్నట్లు ఏరియా మేనేజర్ కె.ఎం.రమేష్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. గెలాక్సీ స్మార్ట్ ఫోన్లను తీసుకురావడంలో శామ్‌సంగ్ ముందుంటుందని తెలిపారు. నూతనంగా తీసుకువచ్చిన ఏ 55 సిరీస్‌లో అద్భుతమైన ఫీచర్లు గొరిల్లా గ్లాస్‌తో పాటు విక్టర్ ప్లస్ రక్షణ ప్రత్యేకత అన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన కెమెరా, రెసిస్టెంట్ సెక్యూరిటీ సొల్యూషన్, శాంసంగ్ నాక్స్ వాల్ట్, బహుళ ప్రతిష్టాత్మకమైన ఫీచర్లు ఎన్నో ఉన్నాయని తెలిపారు. ఎప్పటికపుడు నూతన ఉత్పత్తులను అందించడంలో శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ముందుంటుందని తెలిపారు.

బాధితుడికి పరామర్శ

ప్రజాశక్తి - నందిగామ : నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై సి విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేసిన ఘనటలో దాడికి గురైన భాషాను మాజీ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్య ఆదివారం పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాషాతో ఆమె మాట్లాడారు. ఉన్న సమస్యపై ఫిర్యాదు చేస్తే దాడి చేయటాన్ని ఖండించారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్ విడుదల చేస్తామని సౌమ్య తెలిపారు.